మిగిలిన విషయాల్లో స్వాతంత్ర్యం, సమభావం వున్నా, లేకపోయినా స్త్రీలు సంతల సేకరణలో మాత్రం అది అంది పుచ్చేసుకొని కొంపలో కాలు పెట్టటానికిగూడా జాగాలేకుండా చేస్తున్నారు కొందరు వనితలు. స్త్రీలు పిచ్చిని కార్టూనిస్టులు హెచ్చరిస్తూ వెలికి తెస్తున్నారు. ఇటీవల ఒక కార్టూన్‌లో అర్ధనగ్నంగా నిలబడ్డ స్త్రీని స్త్రీలువాడు ఆ మిగిలినవికూడా యిస్తే మరో గిన్నె యిస్తాను అని గడుసుగా అనటం నేడు అతిశయోక్తి కావచ్చునేమో కాని నేటి స్త్రీబిజం రేపు నిజం చేస్తుందేమో! మరో కార్టూనులో వున్నట్లు స్త్రీలు గిన్నెల మైకంలో మునిగిన మగువ చీరను స్త్రీలుగిన్నెలవాడు నాణ్యం పేరుతో అపర దుశ్శాసనుళ్ళా పట్టుకు లాగుతున్నా పట్టించుకోని దుస్థితి రాకూడదు.

స్త్రీలవతుల వల్ల వస్త్రహీనులైన అభాగ్యులంతా తమ మాన సంరక్షణ ధ్యేయమని స్త్రీలు గిన్నెలవాళ్ళను బ్రతిమలాడితే గాని వాళ్ళు చెంచా ఒకటికి 100 రూ॥ అయినా చెప్పి, వీరి మానం, మనశ్శాంతి కాపాడరేమో? భవిష్యత్తులో పెండ్లి చేసుకోబోయే మొగాళ్ళనైనా స్త్రీలు పిచ్చిదాన్ని కాని దాన్ని చేసుకొని సుఖపడమని కోరటం సమంజసమనిపిస్తుంది. కొంప వెంబడి తిరిగి బట్టలు పుచ్చుకొని పొయ్యేవాళ్ళని బేన్‌చేసి ప్రభుత్వం పదుగురి మానరక్షణం చేయాలి. అంతవరకు స్త్రీలు సంతల సయ్యాటలకు గుడ్‌బై లేదు. స్త్రీలవతుల ఆటకట్టుకాదు. ఏమంటారు?

"సుచంద్ర"

---

# ఓవర్ స్పీడ్

శంకరమఠం దగ్గర బస్‌కోసం ఎదుర్చూసి విసిగి ఆటోని కేకేశేం. వెంకటేశ్వర థియేటర్‌కి వెళ్ళాలని మా ప్రయత్నం. ఆటో వచ్చేక ఎక్కేం నేనూ, మా మిత్రుడు ఆంజనేయులూ.

ఆటో కదిలింది. ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌మీంచి తీసుకువెళ్ళమని చెప్పేం. డ్రైవర్ అలాగేనని తలూపి స్టార్ట్ చేసేడు.

ఆటో కదిలి ఓ వంద గజాలు వెళ్ళింది. ఈలోగా వెనకనించి ఓ ఆటో రివ్వున మమ్మల్ని ఓవర్‌టేక్ జేసుకుంటూ వెళ్ళింది. అదిజూసి మా ఆటో డ్రైవర్‌కి వళ్ళు మండినట్లుంది. దానివెనక పడ్డాడు అదే స్పీడ్‌తో. రెండు ఆటోలు ఒకదాని వెనక ఇంకొకటి చాలా స్పీడ్‌గా వెళ్ళసాగేయి.

ఆ స్పీడ్‌కి మా యిద్దరికీ భయంవేసింది. మా ఆంజనేయులు బయటపడి "స్పీడ్ తగ్గించవయ్యా కొంపేం మునగదు!" అన్నాడు డ్రైవర్‌తో. ఆ డ్రైవర్ వెనక్కి తిరిగి చూడలేదు. ఆ స్పీడ్ అలాగే కంటిన్యూ చేసేడు. ఆ ఆటోని ఓవర్‌టేక్ చేయాలని రెండుసార్లు ప్రయత్నం చేసేడు కానీ ముందున్న ఆటో డ్రైవర్ పడనివ్వలేదు.

అప్పటికే రెండు ప్రమాదాలు వెంట్రుకవాసిలో తప్పిపోయాయి. చిక్కడపల్లి రోడ్ ఆ సమయంలో రష్‌గా వుంటుంది. అయినా వాళ్ళిద్దరు స్పీడ్‌లు తగ్గించలేదు. పోలీసులెవరూ ఆటోలని పట్టించుకోరు.

ఆంజనేయులు బెదిరిపోయేడు. ఆంజనేయ దండకం మొదలుపెట్టేడు. ఓ లారీ, యింకో సిటీబస్ మమ్మల్ని క్షణాల వ్యవధిలో చావునుంచి తప్పించేయి.

యీలోగా మేం దిగాల్సిన స్టాప్ వచ్చేసింది.

మా ముందు వెళ్ళిన ఆటో అలాగే వెళ్ళిపోయింది అదే స్పీడుతో. మా డ్రైవర్ ఏదో ఉర్దూలో తిట్టుకుంటూ ఆటో ఆపేడు థియేటర్ ముందు.

ఆంజనేయులు ఆటో ఆగీ ఆగకముందే దిగి అంత స్పీడ్‌గా తీసుకువచ్చినందుకు తిడుతూ తగవుపెట్టుకున్నాడు ఆటో డ్రైవర్‌తో. నేను మీటర్‌కి సరిపడ చిల్లర వెతికే ప్రయత్నంలో పడ్డాను.

ఆటో డ్రైవర్ కాస్సేపు ఆంజనేయుల్ని అరవనిచ్చి, నాదగ్గర చిల్లర తీసుకొని చెప్పేడు తాపీగా: "ముందు వెళ్తున్న డ్రైవర్ నా కొడుకు సార్! అంత ఓవర్‌స్పీడ్‌గా వెళ్ళద్దని లక్షసార్లు చెప్పేను. వాణ్ని ఆపి తిడదామని ఓవర్‌టేక్ చెయ్యబోయేను. ప్చ్....వీలవలా! రాత్రి రాడా యింటికి"

——అరెస్‌డబులూ